# మున్సిపల్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో సోమవారం ప్రజావాణి రద్దు..

-- జిల్లా కలెక్టర్ మను చౌదరి..



మేడ్చల్--మల్కాజిగిరి, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) తెలంగాణ వ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల సాధారణ ఎన్నికలు--2026 కు సంబంధించి ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం (ఫిబ్రవరి 9) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు వివరాలు4లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 8, ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## గోదావరి జలాలతో పరిగి--తాండూర్

# సస్య-శ్యామలం చేస్తాం

- పరిగి సభలో సీఎం రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యే డా. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి అభివృద్ధిలో వేగం:సీయం
- కేసీఆర్--మోదీపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- ప్రజల అభివృద్ధే మా అజెండా" సీఎం రేవంత్ రెడ్డి
- బీజేపీ--బీఆరెస్ మధ్య చీకటి ఒప్పందాలు: సీఎం ఆరోపణ

పరిగి, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):వికారాబాద్ జిల్లా పరిగిలో శనివారం ఎమ్మెల్యే డా.టీ రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి బాట" బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్, పన్నెండేళ్లు దేశాన్ని పాలించిన మోదీ తెలంగాణకు చేసిందేమీ లేదని వ్యాఖ్యానించారు. నిజంగా ప్రజా సమస్యలు పరిష్కరించి ఉంటే ఈ రోజు ఇల్లు ఇల్లు తిరిగి ఓట్లు అడగాల్సిన పరిస్థితి వచ్చేదా? అని ప్రశ్నించారు.బీజేపీ నాయకులు మోదీ ముఖం చూసి ఓటేయాలని చెబుతున్నారని ఎద్దేవా చేసిన సీఎం

వివరాలు11లో..







## కాంగ్రెస్ అభ్యర్థుల తరపున మైనంపల్లి ప్రచారం

-ఎల్లంపేట మున్సిపాలిటీలో జోరు అందుకున్న ప్రచారాలు
-గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ మైనంపల్లి హనుమంతరావు
-ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది

## ఒడిశా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ మేళా 2026 -- 2వ రోజు



ఒడిశా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ మేళా 2026 రెండవ రోజు ప్రముఖ అతిథుల హాజరుతో ప్రత్యేకంగా నిలిచింది. వీరిలో బి. పి. ఆచార్య డా. సునీల్ స్వైన్ (సీనియర్ కార్డియాలజిస్ట్, అపోలో ఆసుపత్రులు), డా. మనస్ పాణిగ్రాహి (సీనియర్ న్యూరోసర్జన్, కిమ్స్), మరియు శ్రీ సిద్దార్థ మోహంతి

## కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ మాజీ మండల పార్టీ నాయకుడు లక్ష్మారెడ్డి.

12లో..



# సైబర్ నేరాలపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం:

## -సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు 9 కేసుల ఛేదించి 12 మంది నిందితుల అరెస్టు

Abstract

| Sl. | Modus Operandi | No. of Cases | No. of Arrests |
|---|---|---|---|
| 1 | Trading Fraud | 5 | 7 |
| 2 | Job Fraud | 2 | 3 |
| 3 | Part Time Job Fraud | 1 | 1 |
| 4 | Matrimony Fraud | 1 | 1 |
| | TOTAL | 9 | 12 |

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు 2026 జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5 వరకు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తులో భాగం గా మొత్తం 9 సైబర్ క్రైమ్ కేసులను విజయవంతంగా ఛేదించి, దేశంలోని పలు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపారు. ఈ అరెస్టుల్లో అత్యధికంగా 7 అరెస్టులు ట్రేడింగ్ మోసాలకు సంబంధించినవని తెలిపారు. మొత్తం కేసుల్లో ట్రేడింగ్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, పార్ట్‌టైం జాబ్ ఫ్రాడ్, మ్యాట్రిమోనీ ఫ్రాడ్ వంటి వివిధ రకాల సైబర్ నేరాలు ఉన్నట్లు వెల్లడించారు. అదే సమయంలో బాధితులకు ఊరట కలిగించే విధంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్ 58 కేసుల్లో 406 రిఫండ్ ఆర్డర్లను సాధించిందని డీసీపీ తెలిపారు. వీటి ద్వారా మొత్తం ?1,04,17,082/- రూపాయలను బాధితులకు తిరిగి చెల్లించనున్నట్లు చెప్పారు. ఇది సైబర్ నేరాలపై కఠిన చర్యలతో పాటు బాధితుల ఆర్థిక పరిరక్షణకు పోలీస్ శాఖ ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ దర్యాప్తులో కీలకంగా వెలుగులోకి వచ్చిన కేసుల్లో ఒకటిగా ?22.80 లక్షల జాబ్ ఫ్రాడ్ కేసు ఉందని డీసీపీ వివరించారు. ఈ కేసులో నిందితులు ఒక ప్రముఖ ఎంఎన్‌సీలో సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి బాధితుడి నుంచి ?20,80,007/- తీసుకున్నారని తెలిపారు. నిందితుడు జాబ్ పోర్టల్ ఉద్యోగిలాగా నటిస్తూ దరఖాస్తు, ఇంటర్వ్యూ, ప్రాసెసింగ్ ఛార్జీల పేరుతో డబ్బు వసూలు చేశారని, డబ్బు తీసుకున్న తర్వాత అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వకుండా, రీఫండ్ కూడా చేయకుండా పూర్తిగా స్పందించడం మానేశారని వివరించారు. ఈ కేసులో ప్రధాన నిర్వాహకుడైన పురుషోత్తం శర్మతో పాటు, కమిషన్ ఆధారంగా సిమ్ కార్డులు, బ్యాంకు ఖాతాలు సరఫరా చేసిన కుల్దీప్ కుమార్ ఏ సునీల్ అనే ఇద్దరు ఢిల్లీకి చెందిన నిందితులను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నిందితులు మోసపోయిన మొత్తాన్ని అనేక బ్యాంకు ఖాతాల కు మళ్లించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ప్రజలు ఉద్యోగాలు, పెట్టుబడుల పేరుతో సోషల్ మీడియా లేదా జాబ్ పోర్టల్స్ ద్వారా వచ్చే ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీపీ టి. సాయి మనోహర్ సూచించారు. ఉద్యోగ దరఖాస్తులు, ఇంటర్వ్యూలు లేదా అపాయింట్‌మెంట్‌ల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బు చెల్లించవద్దని, నిజమైన కంపెనీలు ముందస్తుగా రుసుములు వసూలు చేయవని గుర్తుంచుకోవాలని తెలిపారు. వ్యక్తిగత వివరాలు లేదా చెల్లింపులు చేసే ముందు అధికారిక వెబ్‌సైట్లు లేదా సంబంధిత హెచ్‌ఆర్ విభాగాల ద్వారా ధృవీకరణ చేసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా ఞఞఞ.ఛఎఎవతీఛతీఱఎవ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని డీసీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాధాకృష్ణ యాదవ్ ప్రయాణం ఎంతో మందికి ప్రేరణ



**ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** ఈ రోజు కుకట్‌పల్లి లో నిర్వహించిన ఒక ప్రైవేట్ సమావేశంలో, చికాగో కేంద్రంగా సీమన్స్ సంస్థలో పనిచేస్తున్న ఎన్‌ఆర్‌ఐ ఐటీ ప్రొఫెషనల్ శ్రీ రాధాకృష్ణ యాదవ్ గారికి 2026 హైదరాబాద్ జిల్లా డైరీని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ కృష్ణ యాదవ్ గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి ఎన్నో కష్టాలు, ఒడిదుడుకులు ఎదుర్కొని, గత 25 సంవత్సరాలుగా ఐటీ రంగంలో నిరంతరం శ్రమిస్తూ అమెరికా స్థాయికి ఎదిగిన రాధాకృష్ణ యాదవ్ గారి ప్రయాణం ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాలలోని యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగితే అనేక విజయాలు సాధించగలరని తెలిపారు. దాసరి కిష్టప్ప. దాసరి సురేందర్ యాదవ్. సాగర్. ఈశ్వర్ రెడ్డి. పవన్ కుమార్ గౌడ్. మహేష్ తదితరులు పాల్గొన్నారు...



# మొయినాబాద్ మున్సిపాలిటీ చిల్కూర్ 22వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థి గరుగు రాజు ముదిరాజ్ మేనిఫెస్టో విడుదల

## ఆడపిల్ల వివాహానికి రూ.51,000/- ఆర్థిక సహాయం

## గౌను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**మొయినాబాద్ : ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ చిల్కూర్ 22వ వార్డ్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన అభ్యర్థి ప్రజలకు ఉపయోగపడే పలు సంక్షేమ పథకాలను ప్రకటించారు. గెలుపే లక్ష్యంగా కాకుండా సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఆడపిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని "రాజన్న భరోసా" పథకం కింద ఏ ఆడపిల్ల వివాహానికి రూ. 51,000/- ఆర్థిక సహాయం అందిస్తామని వెల్లడించారు. అలాగే మొదటి కానుపు అనంతరం "రాజన్న దీవెన" పథకం ద్వారా రూ. 11,000/- ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు "రాజన్న యువ సేస్తం" పథకం ద్వారా వాహనదారులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పిస్తామని పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని ప్రధానంగా తీసుకుని "రాజన్న ఆరోగ్యనేస్తం" పేరుతో ఉచిత అంబులెన్స్ సేవలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థుల కోసం "రాజన్న యువత -- భవిత" పథకం కింద 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ డ్రెస్, నోట్‌బుక్స్, పెన్లు, ఐడీ కార్డులు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. ఉచిత కంప్యూటర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు యువతకు క్రీడా సామగ్రి అందజేస్తామని వెల్లడించారు. మున్సిపల్ పరిధిలో విద్యుత్ స్థంభాలు, వీధి దీపాల మరమ్మత్తులు, అన్ని మతాల దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. శంకుస్థాపన చేసిన పనులను గెలిచిన మూడు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు,



# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

## - హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**సిరి లింగంపల్లి.ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి) :** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 170వ అన్న దాన కార్యక్రమంలో ఈ శనివారం చందానగర్ గంగారంలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ అన్న దాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో కలిసి చైర్మన్ విజయ్ కుమార్ ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నాదాన కార్యక్రమంలో సుమారు 2800లకు పైగా ప్రజలు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. అన్న దాన కార్యక్రమంతో పాటు అనేక సేవా కార్యకారమాలు సైతం చేపడుతున్నామని ఈ సందర్భంగా హోప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కాలనీలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన బాధ్యత

## - మిరియాల ప్రీతమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గం



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని మిరియాల ప్రీతమ్ అన్నారు. ఈ సందర్భంగా శేరిలగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ... ప్రతి కాలనీలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అని ఆయన తెలిపారు. సిటిజన్ కాలనీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని మిరియాల ప్రీతమ్ భరోసా ఇచ్చారు. కాలనీ వాసులు దోమల తో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 11,12 వార్డుల్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**శామీర్ పేట్, ఫిబ్రవరి 07,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోనీ 11,12వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థులు కొల్లాస్ రాజు, మ్యాడబోయిన మౌనిక శివ వీరప్రసాద్ లు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి తమ పార్టీ విధా నాలు, గత పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇంటింటి ప్రచా రంలో భాగంగా అభ్యర్థులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు సుభిక్షంగా జీవించారని, సంక్షేమ పథకాలు నిరాటంకంగా అందాయని గుర్తుచేశారు. రైతులు, పేదలు, కార్మిక వర్గాల కోసం అమలుచేసిన అనేక సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు వచ్చిందన్నారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పేదల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని వారు స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# ప్రచారంలో కారు జోరుకు చతికిల పడ్డ హస్తం

## నారాయణపూర్, పోతారంలో దూసుకుపోతున్న కారు జోరు





**శామీర్ పేట్, ఫిబ్రవరి 07,(ప్రజాజ్యోతి)**మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని నారాయణపూర్, పోతారం 2వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంది. తెలిపారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుకు కాంగ్రెస్ చతికిల పడుతుంది. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బుద్ది నవ్యశ్రీ ఆంజనేయులు తన గుర్తు కారు గుర్తు పై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జోరుగా ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని వార్డులోఓటర్లను కలుస్తూ వ్యక్తిగత సమస్యలు కూడా తెలుసుకుంటున్నారు. తనను గెలిపిస్తే ప్రజల సమస్యలను కౌన్సిల్ ముందు ఉంచి పరిష్కరించడానికి కృషి చేస్తానని చెబుతున్నారు. కాలనీలలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలైన వీధిలైట్లు, మంచినీటి, రోడ్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను వార్డులోని అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు మహిళలకు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈనెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.

గౌతమ్‌నగర్‌లో రూ. 15 లక్షల వ్యయంతో సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం

# ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

## ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్‌నగర్‌లో స్థానిక ప్రజల రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రూ. 15 లక్షల వ్యయంతో సిసి రోడ్ నిర్మాణ పనులను ఏఈ వరుణ్ దేవ్, స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడం మా ముఖ్య లక్ష్యం అని, గౌతమ్‌నగర్‌లో చాలా కాలంగా ఉన్న ఈ చిన్న పాటి రోడ్డు సమస్యను గుర్తించి వెంటనే చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ సిసి రోడ్ నిర్మాణంతో ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కలగడంతో పాటు వర్షాకాలంలో నీటి నిల్వ, మట్టి సమస్యలు కూడా తగ్గుతాయి" అని తెలిపారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఫతేనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, గౌతమ్‌నగర్‌లో ప్రారంభమైన ఈ సిసి రోడ్ పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కంచి బిక్షపతి, శశి, కన్నయ్య, ఎల్లయ్య గౌడ్, బాలాజీ, సలావుద్దీన్, లక్ష్మి, రహిమ, ప్రియా, అబ్దుల్ మాలిక్, సుశాంత్, పాండు నాయక్, సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశా గవర్నర్‌తో తెలంగాణ మీడియా ప్రతినిధి బృందం భేటీ

## ఒడిశా ప్రగతిశీల వృద్ధితో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు: గవర్నర్ డాక్టర్ హరిబాబు కంభంపాటి



పీఐబీ నేతృత్వంలో తెలంగాణ మీడియా ప్రతినిధి బృందం ఈ రోజు లోక్ భవన్‌లో ఒడిశా గవర్నర్ డాక్టర్ హరిబాబు కంభంపాటిని కలిసింది. ప్రతినిధి బృందాన్ని సాదరంగా స్వాగతించిన గవర్నర్... ఒడిశా అభివృద్ధి ప్రయాణం, జాతీయ పురోగతికి పెరుగుతున్న ఒడిశా సహకారం గురించిన విశేషాలను పంచుకున్నారు. మీడియా ప్రతినిధులను ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ఒడిశా సుస్థిర వృద్ధిని కొనసాగిస్తోందని, రాష్ట్ర ఆర్థిక పునాదులను బలోపేతం చేసుకుంటోందని అన్నారు. మిగులు ఆదాయం గల రాష్ట్రంగా ఒడిశా గుర్తింపు పొందిందనీ, జాతీయ స్థాయిలోనూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకుందని ఆయన పేర్కొన్నారు. ఒడిశా అభివృద్ధి ప్రయత్నాల్లో కేంద్ర ప్రభుత్వ నిరంతర మద్దతునూ గవర్నర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రధాన మౌలిక సదుపాయాల కార్యక్రమాలను డాక్టర్ కంభంపాటి ప్రముఖంగా ప్రస్తావించారు. అన్ని జిల్లాలకు రైల్వే కనెక్టివిటీని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనేక ముఖ్యమైన జాతీయ రహదారులు ఒడిశా మీదుగా వెళుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం రూ. 1.30 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో హైవేలు, రైల్వేలకు సంబంధించిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రస్తుతం అమలులో ఉన్నాయని ఆయన అన్నారు. ఇటీవల ప్రకటించిన సెమీకండక్టర్ ప్రాజెక్ట్, జాతీయ జలమార్గం-5 వంటి ప్రాజెక్టులతో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని గవర్నర్ పేర్కొన్నారు. ఒడిశా సహజ వనరుల ప్రయోజనాలను గురించి గవర్నర్ ప్రస్తావిస్తూ... రాష్ట్రం పొడవైన తీరప్రాంతాన్ని కలిగి ఉందని తెలిపారు. పారాదీప్, ధమ్రా, గోపాల్‌పూర్ వంటి కీలక ఓడరేవులను ఒడిశా కలిగి ఉందనీ, బలమైన కనెక్టివిటీ నెట్‌వర్క్‌లు వీటికి మద్దతునిస్తున్నాయని అన్నారు. ఒడిశాలో బొగ్గు, ఇనుప ఖనిజం, బాక్సైట్, మాంగనీస్, క్రోమైట్ వంటి ఖనిజ వనరులు సమృద్ధిగా ఉన్నాయనీ, ఇవి వేగవంతమైన పారిశ్రామిక వృద్ధికి దోహదం చేస్తున్నాయని ఆయన వివరించారు. "మైనింగ్, పారిశ్రామిక కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయాన్ని అభివృద్ధి పనులకు సమర్థంగా ఉపయోగిస్తున్నారు" అని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగంలో పురోగతిని ప్రధానంగా ప్రస్తావించిన గవర్నర్... చిరు ధాన్యాల ఉత్పత్తి, వినియోగంలో ఒడిశా దేశంలోని అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా అవతరించిందని పేర్కొన్నారు. వ్యవసాయ వృద్ధిని, రైతుల జీవనోపాధిని బలోపేతం చేయడానికి అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఒడిశా రాష్ట్ర గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసిస్తూ... ఒడిశా హస్తకళలు, చేనేత ఉత్పత్తులు దాని ప్రత్యేక గుర్తింపును ప్రతిబింబిస్తాయని డాక్టర్ కంభంపాటి వ్యాఖ్యానించారు. సంబల్‌పురి చీరలు, మానియాబంధ, గంజాం చేనేత వస్త్రాలు, కోట్‌పాడ్ వస్త్రాలు, ఇత్తడి, బెల్-మెటల్ వర్క్స్, కటక్ ఫిలిగ్రీ, పిపిలి అప్లిక్ (చాందువా), రఘురాజ్‌పూర్ పట్టచిత్రాలకు దేశవిదేశాల్లోనూ విస్తృత గుర్తింపు, డిమాండ్ ఉందని గవర్నర్ తెలిపారు. విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రధాన కేంద్రంగా భువనేశ్వర్ వేగంగా అభివృద్ధి చెందుతోందని గవర్నర్ పేర్కొన్నారు. ఐఐటీ, ఎయిమ్స్, నైసర్, వరల్డ్ స్కిల్ సెంటర్ వంటి సంస్థలు రాజధాని చుట్టుపక్కల ఏర్పాటయ్యాయనీ, రాష్ట్ర సమగ్ర వృద్ధికి అనుకూలమైన వ్యవస్థను అవి సృష్టిస్తున్నాయని ఆయన వివరించారు. పీఐబీ హైదరాబాద్ మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ వర్గంటి గాయత్రి నేతృత్వంలోని తెలంగాణ మీడియా ప్రతినిధి బృందం ఒడిశా అభివృద్ధి పట్ల ప్రశంసలు వ్యక్తం చేసింది. ఒడిశా రాష్ట్ర పర్యటన అనుభవాలను పంచుకుంది. పీఐబీ భువనేశ్వర్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ మహేంద్ర ప్రసాద్ జెనా, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ శ్రీ స్వాధిన్ శక్తి ప్రసాద్, లోక్ భవన్ సీనియర్ అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు.



# గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి)** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 1వ,8వ,9వ, 10వ మరియు 11వ,12వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ళి కప్ప మమత, గూగుల్లోత్ విజయ, ఉపేందర్ రెడ్డి, గౌరపు స్వామి, శిరిన్ బేగం, వెల్దండ నరసింహ రెడ్డి రి తరుపున గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని మౌలిక వసతులు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు క్రింది స్థాయికి అందాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గజ్వేల్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా గురవేయాలని కోరారు. అదేవిధంగా మల్లన్న సాగర్ ముంపు ప్రాంతాల ప్రజల గురించి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెండింగ్ లో పెట్టిన ఆర్ఎన్ఆర్ ప్యాకేజ్ నిధులు మరియు వారు ఎదుర్కొంటున్న ఇతర మౌలిక వసతుల సమస్యల గురించి తెలుసుకొని వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వంతో మాట్లాడి పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.. అదేవిధంగా గజ్వేల్ పట్టణంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని స్థానిక గౌడ సంఘం ప్రతినిధుల ఆహ్వానం మేరకు సమావేశం నిర్వహించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారుకార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు రాజా గౌడ్ ఇతర గౌడ సభ్యులు జంగం రమేష్ గౌడ్ అశోక్ గౌడ్, నరునె గౌడ్ ఇతర సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రమాబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు

## మహిళలకు ఆదర్శం మాజీ కౌన్సిలర్ గూడ వర్మ ఐలయ్య

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి)** 279 డివిజన్ రోడా మేస్త్రి నగర్ మగ్దుమ్ నగర్ లో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీమతి రమాబాయి అంబేద్కర్ 128జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ రాష్ట్రీయ దళిత సేన జాతీయ ప్రధాన కార్యదర్శి వై బాల రాజు గారు రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అవి జె జెమ్స్ మాట్లాడుతూ శ్రీమతి రమాబాయి అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సతీమణి ఆనాడు బాల్య వివాహం చేసుకున్న అంబేద్కర్ చదువుల కోసం అమెరికా వెళ్ళిన చదువులకు సహకరించిన గొప్ప వ్యక్తి శ్రీమతి రమాబాయి అంబేద్కర్ అని అన్నారు భారత రాజ్యాంగం నిర్మాణ సమయంలో అంబేద్కర్ కు అన్ని రకాలుగా సహకరించి మహిళలకు ఆదర్శంగా నిలబడి ఉన్నారని వారి సమాజ సేవ దృక్పథం నేటి తరం మరువలేమని అంబేద్కర్ రమాబాయి వారి త్యాగాలు మహిళలకు ఆదర్శమని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు గూడవరమ్మ అన్నారు ఘనంగా జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించి నివాళులు సమర్పించారు ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ మహిళా నాయకులు సుశీల తిరుపతమ్మ సత్య లక్ష్మి శాంతాబాయి కాంగ్రెస్ నాయకులు యాదగిరి మైనార్టీ నాయకులు ఏం ఏ హమీద్ తదితరులు పాల్గొని ఘనంగా నిర్వహించారు



# అధికారుల నిర్లక్ష్యం వల్ల చిరువ్యాపారులకు అన్యాయం జరిగింది.

**-నిజాంపేట్ సర్కిల్ రాజరికం కాదు, ఫ్యూడల్ వ్యవస్థ లేదు.**
**-ఇక్కడ ప్రజాస్వామ్యం నడుస్తున్నది రాజ్యాంగ పరిధిలోని పని చేయాలి.**
**-సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి)** ప్రగతి నగర్ అంబీర్ చెరువు వద్ద అమ్ముకునే చిరువ్యాపారులకు అన్యాయం చేయకుండా అలాగే అంబీర్ చెరువు అభివృద్ధి చేయాలని, అలాగే హైడ్రా కమిషనర్ ఎవ్వరితో మేము మాట్లాడాము అని అన్నారు అని కొంతమంది అంటుంటే విన్నాను అని ఒకవేళ ఆలా అంటే ఆది ప్రజాస్వామ్యం కాదు, నిజాంపేట్ సర్కిల్ రాజరికం కాదు అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ రాజు కాదు అని ఇది ప్రజాస్వామ్యం కనుక ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రగతి నగర్ అంబీర్ చెరువులో గుర్రపు డెక్కలు పెరుగుతున్నాయి, దాని వల్ల దోమల బెడద అధికామౌతుందని, మొట్ట మొదట భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించిన తరువాత అందరు నిరసనలు చేయడం ప్రారంభించారు అని అన్నారు. అలాగే బీఆరెస్ ప్రభుత్వం సమయంలో నిజాంపేట్ బండారు లే ఔట్ మునిగినప్పుడు అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అంబీర్ చెరువును మినీ ట్యాంక్ బండ్ చేస్తాను అని చెప్పారు. అలాగే మూడు సార్లు గెలిచి ఎమ్మెల్యే వివేక్ కొంత మున్సిపల్ ఫండ్ పెట్టారు. ఆది టెండర్లకు జోబు నిండడానికి ఉపయోగపడింది. కానీ మినీ ట్యాంక్ బండ్ కాలేదు అని అన్నారు. అలాగే వారి ప్రభుత్వంలో చోటా మోటా లీడర్ల చిరు వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేసుకునే వారు అని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత మంది చోటా లీడర్లు కాంగ్రెస్ ప్రభుత్వం, ఇంచార్జ్ కోలన్ హనుమంతు రెడ్డి పేరు చెప్పి వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అని అన్నారు. ఆది చూసిన బీఆరెస్ లీడర్లు అంబీర్ చెరువును అడ్డం పెట్టుకొని అధికారులకు చిరు వ్యాపారుల పై పిర్యాదు చేస్తున్నారు అని అన్నారు. అంబీర్ చెరువుతో పాటు తుర్క చెరువు, పాపయ్య కుంట, కొత్త కుంట, బాచుపల్లి మండల పరిధిలోని అని చెరువులు కుంటలు కాపాడి అభివృద్ధి చేయాలనీ హైడ్రా కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కానీ కొంత మంది వ్యక్తులు మేమే అభివృద్ధి చేస్తున్నాము అని కాలర్ ఎగరవేస్తున్నారు అని, ఒక వ్యక్తి చేస్తే ఏ పని కాదు అని అందరూ కలిసి చేస్తేనే అభివృద్ధి అవుతుంది అని అన్నారు. మా డిమాండ్ ఏంటి అంటే అంబీర్ చెరువు కబ్జా కాకుండా కాపాడి, అభివృద్ధి చేయాలి. అలాగే రెక్కాడితే గాని డొక్కాడని చిరు వ్యాపారుల పొట్ట కొట్టకుండా వారికీ ప్రత్యన్యాయం సదుపాయాలు ఏర్పాటు చేసిన తరువాత వారిని అంబీర్ చెరువు నుండి ఖాళీ చేయించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా వచ్చిన గోపి ఐఏఎస్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కోసం కొంత స్థలాన్ని కావాలని బాచుపల్లి మండల తహసీల్దార్ కీ ఒక లెటర్ పెడితే నిజాంపేట్ సర్వే నెంబర్ 87లోని స్థలాన్ని ఇచ్చారు. దానికీ ఫెన్సింగ్ వేస్తుంటే నిజాంపేట్ స్థానిక ఎస్సీలు అట్టి స్థలం మాది అని కోర్టులో కేసు నడుస్తుంది అని చెప్పగా అట్టి స్థలంలో మార్కెట్ నిర్మాణ పని ఆపివేయడం జరిగింది. అని గుర్తు చేశారు. ఇప్పుడు అదే స్థలం చేపలు అమ్మే వారికీ చూపిస్తున్నారు. ఇప్పుడు అధికారులు చూపెడుతున్న స్థలం గతంలో వెజ్ మార్కెట్ కు కేటాయించింది. దాని ఎదురుగా వున్న స్థలం నాన్ వెజ్ మార్కెట్కు కేటాయించిన్న స్థలం. అందులో చాలా కాలంగా అసాంఘిక కార్యక్రమలు అంటే మందు అమ్మే బెల్టు షాప్ నడిపిస్తున్నారు అని నిజాంపేట్లో అందరికి తెలిసిన విషయమే అయినా అధికారులు పట్టించుకోరు అని అన్నారు. ఇక్కడ అధికారుల పరిస్థితి ఎలా ఉంది అంటే తెలంగాణాలో ఒక సామెత ఉంది. చాటల తౌడు పోసి కుక్కలకి కొట్లాట పెట్టినట్లు ఉంది. అని అన్నారు. కనుక వెంటనే చిరు వ్యాపారులకు న్యాయం చేయాలనీ లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమలు చేస్తాము అని హేచ్చరించారు. ఒక ప్రకటనలో సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ అన్నారు.

# నాన్న ఆశయ సాధనకు కృషి చేస్తా

**-ప్రజలంతా దీవించి కౌన్సిలర్‌గా గెలిపించండి**
**-కాంగ్రెస్ అభ్యర్థి పైండ్ల మధుసూదన్ రెడ్డి**





**చేవెళ్ల, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** 11 వ వార్డు సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పైండ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పారదర్శకంగా సేవలందిస్తానని హామీ ఇచ్చారు. తన తండ్రి గ్రామాభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేశారని, ఆయన మరణం అనంతరం అనంతరం ఆ ఆశయాలను కొనసాగించడం తన బాధ్యతగా భావించి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ప్రజాసేవ ద్వారానే తండ్రికి నిజమైన నివాళి అర్పిస్తానన్నారు. వార్డులో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, వృద్ధులకు భరోసా కల్పించే కార్యక్రమాలు చేపట్టడం తన కర్తవ్యమన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం వార్డులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుందన్నారు. ప్రజలను ఆప్యాయంగా కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీ విధానాలు, సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఈ సందర్భంగా తనకు ఒక అవకాశం ఇచ్చి కౌన్సిలర్‌గా గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ప్రజల విశ్వాసమే తన బలం... సేవే తన ధ్యేయమని పైండ్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.

# తుఫ్రాన్ మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీకి అడ్వైజర్ గా టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ విచ్చేసి మున్సిపాలిటీలోని 12, 13, 14, 15 వార్డులకు అభ్యర్థులుగా ఉన్న స్వప్న, రాధికా శ్రీనివాస్, సబితా నగేష్, అన్నపూర్ణ తదితర అభ్యర్థుల విజయానికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి తూప్రాన్ మున్సిపాలిటీ కైవసం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, ఘంటా శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు, ఎలక్షన్ రెడ్డి నందాల శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మొయినాబాద్ మున్సిపాలిటీ 23వ వార్డులో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారం

**23 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా కోర్ర శివకుమార్ బాబు నాయక్**



**మొయినాబాద్: మొయినాబాద్( ప్రజా జ్యోతి )** మున్సిపాలిటీలో 23వ వార్డు ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుసుకుని సమస్యలను తెలుసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేసే నాయకులను గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కోర్ర శివకుమార్ బాబు నాయక్ పాల్గొని, తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# యెన్కెపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు ఖాయం

## న్యాయవాది చేవెళ్ల జయరత్నం ధీమా వ్యక్తం చేశారు



**మొయినాబాద్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):** యెన్కెపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు తప్పకుండా గెలుస్తారని న్యాయవాది చేవెళ్ల జయరత్నం ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం యెన్కెపల్లిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని, అదే నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యంగా పార్టీ పని చేస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించే నాయకత్వమే కాంగ్రెస్ పార్టీదని చెబుతూ, రాబోయే ఎన్నికల్లో యెన్కెపల్లి ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించనున్నారని జయరత్నం ఆశాభావం వ్యక్తం చేశారు.

## చైనా మాంజా బారిన పడ్డ గద్దకు ప్రాణదానం



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 07. (ప్రజా జ్యోతి):** చైనా మాంజాకు చిక్కుకుని చెట్టు కొమ్మల్లో విలవిలలాడుతున్న గద్దను ట్రాఫిక్ పోలీసులు సకాలంలో రక్షించి మానవత్వాన్ని చాటారు. బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ నుంచి బయటకు వెళ్తున్న సమయంలో మల్కాజ్‌గిరి ట్రాఫిక్--1 ఉప కమిషనర్ ఏ. లక్ష్మీ, తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు గద్ద చెట్టు కొమ్మల్లో చిక్కుకున్న దృశ్యాన్ని గమనించారు. వెంటనే ట్రాఫిక్ సిబ్బందిని అప్రమత్తం చేసి, చైనా మాంజాతో చుట్టుముట్టబడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న గద్దను జాగ్రత్తగా చెట్టునుంచి కిందికి దించారు. గద్దకు చుట్టుకున్న మాంజాను పూర్తిగా తొలగించగా, అది సురక్షితంగా రెక్కలు విప్పి గాల్లోకి ఎగిరిపోయింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు మాట్లాడుతూ, నిషేధిత చైనా మాంజా వాడకం వల్ల పక్షులు, జంతువులే కాకుండా మనుషులకు కూడా తీవ్ర ప్రమాదం కలుగుతోందన్నారు. ఈ ఏడాది చైనా మాంజా కారణంగా జంట నగరాల్లో పలువురు వాహనదారులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. నిషేధిత చైనా మాంజా వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ పోలీసులు అంటే కేవలం చలాన్లు విధించడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో రోడ్ల గుంతలు పూడ్చడం, గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించడం, అవసరమైతే సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడడం వంటి సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సేవలకు ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## మూసాపేట్ అంబేద్కర్ నగర్ లో రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు

### - రమాబాయి ప్రతి మహిళకు ఆదర్శం... మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ మూసాపేట్ డివిజన్అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ – పాతపల్లి శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన త్యాగశీలి రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలకు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భర్త ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్ళినా, కుటుంబ పోషణ కోసం ఆమె చేసిన పోరాటం ప్రతి మహిళకు ఆదర్శమని, అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న సమయంలో ఆయనకు అండగా నిలిచిందని ఆయన గుర్తు చేసుకొన్నారు. అంబేద్కర్ – రమాబాయి ల దాంపత్య జీవితం నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెల్ల రాము, పెరుమండ్ల గోపాల్, బొమ్మర్తి దశరథ్, గురజాల గోపి, గురజాల నితిన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ నేషనల్ బాక్సింగ్ పోటీలకు డా. ఎం.ఆర్. చౌదరి ఘన ప్రోత్సాహం



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 07.(ప్రజా జ్యోతి):** బ్లూ వరల్డ్ బాక్సింగ్ అసోసియేషన్ కమల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి ఓపెన్ నేషనల్ బాక్సింగ్ ఈవెంట్ విజయవంతంగా ముగిసింది. ఫిబ్రవరి 2, 3, 4 -- 2026 తేదీల్లో బోలారం లోని ఎల్ఎం ఆర్జి జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో ఈ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. ఎం. ఆర్. చౌదరి (వడ్లపట్ల) బాక్సింగ్ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యం పెంపొం దుతాయని ఆయన అన్నారు. చిన్నారులను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తూ, క్రీడలతో పాటు చదు వును కూడా సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. క్రీడాకారులు మం చి ఆహార అలవాట్లు పాటించడంతో పాటు సమతుల్యమైన డైట్ తీసుకోవాలని, అలా చేస్తే భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో విజయాలు సాధించవచ్చని డా. చౌదరి సూచించారు. బ్లూ వరల్డ్ బాక్సింగ్ అసోసియేషన్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడా ప్రముఖులు, నిర్వాహకులు, కోచ్‌లు కమల్, తల్లిదండ్రులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

# పోలీసుల ఆరోగ్యంపై సెమినార్

### :బాలానగర్ పీఎస్‌లో 'స్ట్రోక్' అవగాహన సదస్సు
### స్ట్రోక్ వచ్చిన మొదటి కొన్ని గంటలు అత్యంత కీలకం
### సకాలంలో చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు
### ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం, సరైన విశ్రాంతి ద్వారా స్ట్రోక్ ను అరికట్టవచ్చు
### ఆర్ఎన్‌సీ హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సి. రమేష్







**బాలానగర్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి) :** నిరంతరం పని ఒత్తిడిలో ఉండే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎన్‌సీ హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సి. రమేష్ సూచించారు. శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులకు 'స్ట్రోక్ (పక్షవాతం) – నివారణా మార్గాల' పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**ఒత్తిడితోనే ముప్పు.. నిపుణుల హెచ్చరిక:**
శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఎదుర్కొనే మానసిక, శారీరక ఒత్తిడి వారిని స్ట్రోక్ బారిన పడేలా చేసే ప్రమాదం ఉందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలను వివరించారు. స్ట్రోక్ వచ్చే ముందు కనిపించే ప్రాథమిక సంకేతాలను ఎలా గుర్తించాలో వివరించారు. స్ట్రోక్ వచ్చిన మొదటి కొన్ని గంటలు అత్యంత కీలకమని, సకాలంలో చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం, సరైన విశ్రాంతి ద్వారా స్ట్రోక్ ముప్పును ఎలా అరికట్టవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సిఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సిబ్బంది ఫిట్‌నెస్‌పై ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ సదస్సులో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, జిన్నోవా బయోఫార్మ ప్రతినిధులు నవీన్, ప్రశాంత్, ఆర్ఎన్‌సీ హాస్పిటల్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద మంగళారం బిఆర్ఎస్ పార్టీ 17వ కౌన్సిలర్ అభ్యర్థి పావని జగన్ మోహన్ రెడ్డి ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన

**మొయినాబాద్, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** పెద్ద మంగళారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పావని జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రచారంలో భాగంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, మహిళలు–యువత సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని, అదే నమ్మకంతో ప్రజలు పార్టీకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పావని జగన్ మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



# కారు గుర్తుకు ఓటేసి కౌన్సిలర్ గా గెలిపించండి

### - బిఆర్ఎస్ అభ్యర్థి కావలి లక్ష్మీ రవీందర్ యాదవ్
### - ఆరో వార్డులో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

**చేవెళ్ల ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):** కారు గుర్తుకే ఓటు వేసి కౌన్సిలర్గా గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి కావలి లక్ష్మీ రవీందర్ యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు (కందవాడ)లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. పార్టీ అభ్యర్థి కావలి లక్ష్మీ రవీందర్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. ప్రచారానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభిస్తుంది. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా సేవలందిస్తానని కావలి లక్ష్మీ తెలిపారు. గతంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తూ మద్దతు కోరుతున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, రైతు భీమా, కేసీఆర్ కిట్, పెన్షన్ పథకాలు, ఉచిత విద్యుత్ తదితర కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్‌గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. వార్డులో బీఆర్ఎస్ ప్రచారం రోజురోజుకూ వేగం పెంచుకుంటోంది.



# పార్కు స్థలం కాదు.. ప్రైవేట్ భూమి!

## -గువ్వ రవి ముదిరాజ్



**మేడ్చల్, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):** జిహెచ్ఎంసి మేడ్చల్ డివిజన్లోని సర్వే నంబర్ 1045/1 లోని స్థలాన్ని కొందరు రియేటర్లు కబ్జా చేశారని, స్థానిక ఉమా వెంకట్ రెడ్డి కాలనీ వాసులు చేసినటువంటి ఆరోపణలు నిజం కావని గువ్వ రవి ముదిరాజ్ అన్నారు. శనివారం గువ్వ రవి ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ.. 1977లో స్థానిక మేడ్చల్ ఎమ్మెల్యే ఉమా వెంకట్ రెడ్డి పేదల కోసం స్థలం కొనుగోలు చేసి ల్యాండ్ ఆక్వాజేషన్ జరిపి 132 మంది పేదలకు ఇండ్ల స్థలాలను ఇచ్చారని చెప్పారు. అప్పటి ఎమ్మెల్యే ఉమా వెంకట్ రెడ్డి 5 ఎకరాల 36 గుంటల విస్తీర్ణం గల భూమిని కొనుగోలు చేయగా 5.7 ఎకరాల్లో ప్రభుత్వం ద్వారా ల్యాండ్ ఆక్వాజేషన్ చేయించి పేదలకు ఇండ్ల స్థలాల కేటాయింపు జరిపినట్లు తెలిపారు. మిగిలిన 27 గుంటల భూమిలోనుండి కొద్ది రోజుల అనంతరం 14 గుంటల భూమిని ఎస్టీ హాస్టల్ కు ఇచ్చారని అన్నారు. చివరిగా మిగిలిన 13 గుంటల పట్టా భూమి ఉమా వెంకట్ రెడ్డి పేరు పైనే ఉందని స్పష్టం చేశారు. 2007లో వీర్లపల్లి శ్రీలత, జంబుల నరసింహారెడ్డి ఉమా వెంకట్ రెడ్డి నుండి న్యాయబద్ధంగా స్థలాన్ని కొనుగోలు చేశారని చెప్పారు. ఇదే విషయమై కొందరు స్థానికులు అదే సమయంలో కోర్టును ఆశ్రయించగా, పూర్తి డాక్యుమెంట్లను పరిశీలించిన కోర్టు అది ప్రభుత్వ స్థలం కాదని ప్రైవేట్ స్థలమని తీర్పునిచ్చినట్లుగా గువ్వ రవి ముదిరాజ్ మీడియా ముఖంగా వెల్లడించారు. 2017 సంవత్సరంలో వీర్లపల్లి శ్రీలత, నరసింహారెడ్డి ల వద్ద నుండి స్థలాన్ని కొనుగోలు చేశానని చెప్పారు. అసత్యపు ఆరోపణలు చేసే ముందు నిజానిజాలు తెలుసుకోవాలని ఆయన స్థానికులను అన్నారు. కోర్టు తీర్పు ఉన్నప్పటికీ అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని గువ్వ రవి ముదిరాజ్ మండిపడ్డారు.

# పట్టణ అభివృద్ధే బిఆర్ఎస్ అజెండా

## -నత్తి లావణ్య కృష్ణారెడ్డిని గెలిపించండి

## -చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయభాస్కర్ రెడ్డి




**చేవెళ్ల ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):** పట్టణాభివృద్ధి లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతోందని మాజీ ఎంపీపీ మల్గారి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని 15వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నత్తి లావణ్య కృష్ణారెడ్డి గెలుపు కోసం ఆయన ఇంటింటి



ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్క అవకాశం ఇచ్చి ప్రజలు ఆశీం-ర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, సంక్షేమం--అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, వార్డులో బిఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం నెలకొన్నదని పార్టీ శ్రేణులు తెలిపారు. నత్తి లావణ్య కృష్ణారెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, అనంత్ రెడ్డి, మంగలి రాజు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



## అధికారంలో ఉన్న ఇందిరమ్మ రాజ్యానికే ప్రజలు మద్దతు ఇవ్వాలని సత్యం శ్రీరంగం పిలుపు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో టీపీసీసీ అధికార ప్రతినిధి, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో ఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం పాశమైలారంలో ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని అనంతరం 19వ వార్డు అభ్యర్థి లచ్చగౌని సరిత, సుధాకర్ గౌడ్, 20వ వార్డు అభ్యర్థి జ్యోతి లక్ష్మారెడ్డి కి మద్దతుగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్టంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లలోపు గృహాలకు ఉచిత విద్యుత్, అర్హులైన రైతులకు రూ. 2లక్షలలోపు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, రూ. 500 లకే వంట గ్యాస్ వంటి సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భవాని గౌడ్, టి. శ్రీనివాస రెడ్డి, మోతే రాములు, శంకర్, సిహెచ్ రాములు, ఈశ్వర్, కృష్ణ రాజపుత్, గోవింద్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు

# ఘనంగా రామల కలెక్షన్స్ జ్యువెలర్స్ షాప్ ప్రారంభోత్సవం

## -సీరియల్ నటి శ్రీవాణి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** దిల్సుఖ్నగర్ మెట్రో స్టేషన్ పరిధిలో పిల్లర్ నెంబర్ 1553 దగ్గర రామల కలెక్షన్ జూలర్స్ ఘనంగా ప్రారంభించారు ప్రధాన ప్రాంతాలలో వివిధ సీరియల్ లో నటించినటువంటి శ్రీవాణి రామల జ్యువెల్లరీ ఘనంగా ప్రారంభించారు చక్కటి ఆభరణాలతో మీ ముందుకు తీసుకుని వచ్చారు జ్యువెలర్స్ వివాహాది శుభకార్యాలకు చక్కటి ఆభరణాలు లభించునని అన్నారు నాణ్యతలో రాజీ లేకుండా ఉండే ఏకైక సంస్థ రామల జ్యువెలర్స్ రెండో బ్రాంచ్ ప్రారంభించిన యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు వారు తెలియజేశారు కస్టమర్లు కొనగలిగింది నమ్మకం కలిగింది సంస్థ ఏకైక రామల జ్యువెలర్స్ అని అన్నారు ఈ సందర్భంగా యాజమాన్యం వారు మాట్లాడుతూ మా వెబ్సైట్స్ ద్వారా ఆల్ అవర్ ఇండియా డోర్ డెలివరీ కొరియర్ సర్వీసెస్ ద్వారా సేవలు అందిస్తున్నామని వెబ్సైట్ రామల కలెక్షన్ డాట్ కం ఆర్డర్ చేయగలరని మనవి చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారని తెలియజేశారు

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సంబు ప్రభాకర్



**మేడ్చల్, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని డబిల్ పూర్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం సీఎం నిర్వహించారు. డబిల్ పూర్ లోని 13వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి రాజ మల్లారెడ్డి కి మద్దతుగా బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి మా అభ్యర్థులను గెలిపిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరమేష్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వినోద్, బిఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల దయానంద్, ప్రవీణ్ రమేష్, సురేష్, శివారాజు, లింగేశ్వర్, భాను చందర్, అరుణ్, షీలా ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిరాజుద్దీన్, శ్రీనాథ్, ప్రవీణ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన నిద్రిస్తున్న వ్యక్తి.. ప్రమాదవశాత్తు మృతి!



**మేడ్చల్, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):** రోడ్డు పక్కన నిద్రిస్తున్న గుర్తు తెలియని వ్యక్తి చాతిపైనుండి గుర్తు తెలియని వాహనం వెళ్లడంతో మృతి చెందాడు. కాగా ఈ మృతదేహం కలకలం సృష్టించిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శనివారం ఎస్ఐ యేతీష్ చంద్ర వివరాల ప్రకారం.. మేడ్చల్‌గూా పరిధిలోని చెక్పోస్ట్ వద్ద సుమారు 35 సంవత్సరాల గల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం స్థానికుల సమాచారం ద్వారా గుర్తించబడినట్లు తెలిపారు. మృతదేహాన్ని పరిశీలించగా వ్యక్తి చాతి పైనుండి గుర్తు తెలియని వాహనం వెళ్లడంతో మృతి చెందినట్లు నిర్ధారించమని చెప్పారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే మేడ్చల్ పోలీసులను సంప్రదించాలని అన్నారు..

## మల్లికార్జున స్వామి దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం

### జక్కిడి రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** జీఎస్ఐ డివిజన్ పరిధిలోని శ్రీ గణేష్ నగర్ కాలనీ అసోసియేషన్ ఆహ్వానం మేరకు, శనివారం కాలనీని సందర్శించి,శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి దుర్గా భవానీ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం తృతీయ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా జరిగిన పూజా మరియు అన్నప్రసాద కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ వేడుకల ద్వారా కాలనీ వాసుల ఐక్యత, భక్తిశ్రద్ధ లతో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కాలనీ వాసులకు హృదయపూర్వకంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కడి రఘువీరారెడ్డి అభినందించడం జరిగింది. భగవంతుని దివ్య ఆశీస్సులు కాలనీ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కార్యక్రమంలో గణేష్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు , కాలనీ కార్యవర్గ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ నివాసులు, చుట్టు పక్కల కాలనీ వాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డప్పు పోచయ్య, గోద వరుణ్ గౌడ్, బదిని సుభాష్ గౌడ్ మరియు వారి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో సోమవారం ప్రజావాణి రద్దు..

### --జిల్లా కలెక్టర్ మను చౌదరి..



**మేడ్చల్--మల్కాజిగిరి, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)** తెలంగాణ వ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల సాధారణ ఎన్నికలు--2026కు సంబంధించి ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం (ఫిబ్రవరి 9) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.

## అప్పోజిగూడ చిల్కూర్ 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జగపతి యాదవ్ మేనిఫెస్టో విడుదల



**మొయినాబాద్ ఫిబ్రవరి 7( ప్రజా జ్యోతి )** అప్పోజిగూడ చిల్కూర్ 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జగపతి యాదవ్ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తానని ఆయన తెలిపారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తల్లి దీవెన పథకం కింద ఆడపిల్ల వివాహానికి రూ. 41,000 ఆర్థిక సహాయం, 19వ వార్డులో జన్మించిన ఆడ, మగ శిశువులకు రూ. 16,000 ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. పదవ తరగతి ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు విద్యాజ్యోతి పథకం ద్వారా పై చదువుల కోసం రూ. 15,000 ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ఏర్పాటు, అప్పోజిగూడ నుంచి బాలాజీ టెంపుల్ వరకు ఉచిత ఆటో రవాణా సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. స్మశాన వాటికల్లో స్నానపు గదులు, కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు ఆక్సిజన్ సదుపాయం కలిగిన ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రతి గల్లీకి సీసీ కెమెరాలు, అవసరమైన చోట ఉచిత వైఫై, సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే దేవాలయాల అభివృద్ధి, యువత కోసం భవనం, కమ్యూనిటీ హాల్, క్రీడా ప్రాంగణం ఏర్పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారం, ప్రతినెల ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడమే తన లక్ష్యమని జగపతి యాదవ్ పేర్కొన్నారు.

# పిలిస్తే పలికే నాయకుడు -- ప్రజల హృదయంలో నిలిచిపోయిన సేవకుడు

### సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కారం చేసే నాయకుడు ముదిగొండ సురేష్ యాదవ్

### యెన్కెపల్లి 9వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రజల ముందుకువార్డు సభ్యుడిగా ఉన్న సమయంలో అనేక సేవా కార్యక్రమాలతో గుర్తింపు



**మొయినాబాద్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):** యెన్కెపల్లి 9వ వార్డ్‌లో పిలిస్తే పలికే నాయకుడు”గా ప్రజల మధ్య ప్రత్యేక గుర్తింపు పొందిన ముదిగొండ సురేష్ యాదవ్ కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చారు. ప్రజా సమస్యలు తెలిసిన వెంటనే స్పందిస్తూ, పరిష్కార దిశగా చర్యలు తీసుకునే నాయకుడిగా ఆయనకు మంచి పేరుంది. వార్డు సభ్యుడిగా పనిచేసిన సమయంలో తాగునీటి సమస్యల పరిష్కారం, డ్రైనేజీ పనులు, వీధి దీపాల మరమ్మత్తులు, పారిశుధ్య కార్యక్రమాలు, పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచిన వ్యక్తిగా ఆయనకు ప్రజల మద్దతు లభిస్తోంది. యెన్కెపల్లి 9వ వార్డ్‌ను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని సురేష్ యాదవ్ తెలిపారు. ప్రజల నమ్మకమే తన బలమని, వారి ఆశీర్వాదంతో మరింత సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున మైనంపల్లి ప్రచారం

### -ఎల్లంపేట మున్సిపాలిటీలో జోరు అందుకున్న ప్రచారాలు

### -గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ మైనంపల్లి హనుమంతరావు

### -ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది



**మేడ్చల్, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారాలు జ్వర అందుకున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సైతం ఎల్లంపేట్ పురపాలికలోని డబిల్ పూర్లో విస్తృతంగా క్షేత్రస్థాయిలో ప్రచారం చేశారు. శనివారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు డబిల్ పూర్ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల గౌడ్, 23వ వార్డు అభ్యర్థి షా మొహమ్మద్ ఆరిఫ్ లను ఆయా వార్డుల ఓటర్లు అత్యధిక మెజారిటీతో ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సిద్దిపేట్, సిరిసిల్ల, గజ్వేల్ ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేశాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతనం కట్టుకున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పేదలకు కొత్త రేషన్ కార్డులను ఇవ్వడంలో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చాక కొత్త రేషన్ కార్డులను అందజేసిందని చెప్పారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగిరితే క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి చిన్నపాటి సమస్యలతో పాటు, దీర్ఘకాలికంగా ఉన్నటువంటి ప్రధాన సమస్యలను సైతం ఎన్నుకోబడిన వ్యక్తులు ప్రభుత్వ సహకారంతో పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంట గ్యాస్ సబ్సిడీ, రైతుబంధు, రుణమాఫీ చేపట్టిందని హర్షం వ్యక్తం చేశారు. కావున స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఓటర్లు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల నుండి పనులు వస్తువులు చేసిన కేసీఆర్ ప్రభుత్వం కేవలం గజ్వేల్, సిద్దిపేట్, సిరిసిల్ల నియోజకవర్గాలను మాత్రమే అభివృద్ధి చేశారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్పష్టీకరించారు.



# సామూహిక శ్రీమంతాలు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** లింగోజిగూడా డివిజన్ పరిధిలోని గ్రీన్ పార్క్ కాలనీ ఆర్చి పక్కన ఉన్న ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ నందు జరిగిన భాగ్యనగర్ మహిళా సంఘం ప్రమాణ స్వీకారం మరియు పలువురు మహిళల సామూహిక శ్రీమంతల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు . దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ గతంలో మేము పలువురు పేద మహిళలకు ఉచితంగా వివాహాలు చేయడం జరిగిందని,అలాగే పలువురు వికలాంగులకు ట్రై సైకిల్స్ కూడా ఇప్పించడం జరిగింది అని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ యొక్క మహిళా సంఘాల సభ్యులు ప్రజలకు మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దానికి గాను నా వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి,యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,శివ ప్రకాష్,భారస మహిళలు మల్లీశ్వరి రెడ్డి,రంగేశ్వరి,రోజారెడ్డి,శిల్పరెడ్డి,ఫౌండర్ మరియు అధ్యక్షులు ఉప్పల నిర్మల,జనరల్ సెక్రటరీ ప్రశాంతి గుప్తా,కోశాధికారి పావని,ఉపాదక్షులు శ్రీవాణి చౌదరి తదితర కార్యవర్గ మహిళలు పాల్గొన్నారు



# ట్రాఫిక్ మార్షల్స్ కు ?1 లక్ష ప్రమాద బీమా

**---సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్**




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ భద్రతకు పెద్దపీట వేస్తూ సైబరాబాద్ పోలీసులు పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ అందరికీ ?1 లక్ష ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్, ప్రకటించారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో, స్కోర్ 10 సంస్థ ఆర్థిక సహకారంతో ఇన్సూరెన్స్/బీమా సౌకర్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు సైబరాబాద్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ మార్షల్స్ కు ఇన్సూరెన్స్ కార్డులను సీపీ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ....ట్రాఫిక్ నిబంధనల అమలులో ట్రాఫిక్ మార్షల్స్ పోలీసులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వారికి చట్టబద్ధమైన అధికారాలు, అధికారిక గుర్తింపు కల్పించామన్నారు. ట్రాఫిక్ లో విధులు నిర్వర్తిస్తున్న మార్షల్సుకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించాలానే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. బీమాతో పాటు మార్షల్స్ కు ప్రాథమిక చట్టపరమైన అంశాలు, నో హాంకింగ్ వంటి అంశాలపై శిక్షణ నిర్వహిస్తామన్నారు. స్కోర్ 10 చైర్మన్ నారాయణ స్వరూప్ మాట్లాడుతూ.... సైబరాబాద్ ట్రాఫిక్ మార్షల్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ రక్షణకు తమ సంస్థ స్కోర్ 10 తరుపున బీమా సౌకర్యం కల్పించడం సంతోషమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ....ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా భద్రతను కాపాడడంలో ట్రాఫిక్ మార్షల్స్ పోలీస్ సిబ్బందితో సమానంగా అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీ హనుమంతరావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్ ఖాన్ ట్రాఫిక్ మార్షల్స్ పాల్గొన్నారు.



# సాయి లత మోడల్ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి)** షాపూర్ నగర్ లోని సంజయ్ గాంధీ నగర్ లోని సాయి లత మోడల్ స్కూల్ లో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సూరారం లోని మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యుల సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. జనరల్, గుండె, కంటి, దంత, స్త్రీ వైద్య నిపుణులతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలను చేశారు. వైద్య పరీక్షలు చేసిన అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆపరేషన్లు చేపడతామని వైద్య నిపుణులు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన రావడం సంతోషంగా ఉందని లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు బిర్రు ఆంజనేయులు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలలో పాము ఎప్పుడు ముందుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సాయి లతా మోడల్ పాఠశాల కరస్పాండెంట్ అర్చన, ప్రిన్సిపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ దయాకర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సిహెచ్ నరసింహులు గౌడ్, భాష, సంజయ్ గాంధీనగర్ బస్తీ నాయకులు లక్ష్మీనారాయణ, రాజలింగం, భద్రప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరోన కాలంలో సేవలతో గుర్తింపు -- హిమాయత్ నగర్ 10వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పలగోల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్

**మొయినాబాద్: ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్ నగర్ 10వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా పలగోల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్ ప్రజల ముందుకు వచ్చారు. కరోనా మహమ్మారి సమయంలో ఆమె చేసిన సేవా కార్యక్రమాలు ఈ రోజు కూడా ప్రజల్లో గుర్తుండిపోయాయి. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచిన నాయకురాలిగా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో పేద కుటుంబాలు ఆకలితో బాధపడకుండా నిత్య అవసరాల సరుకులను ఉచితంగా పంపిణీ చేశారు. బియ్యం, పప్పులు, నూనె, కూరగాయలు వంటి అత్యవసర సరుకులను ఇంటింటికీ అందిస్తూ ప్రజల కష్టాలను కొంతైనా తగ్గించేందుకు కృషి చేశారు. అధికారిక హోదా లేకపోయినా సేవా భావంతో ముందుకు వచ్చిన పలగోల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్, ప్రజా సేవే తన రాజకీయ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు, వృద్ధులు, నిరుపేదలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించానని తెలిపారు. 10వ వార్డ్ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, మహిళల సంక్షేమమే తన ప్రధాన అజెండా అని ఆమె అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కౌన్సిలర్‌గా గెలిచి మరింత సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని ఈ సందర్భంగా వెల్లడించారు.





# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

**- 4 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బక్కారెడ్డి మాధవి రెడ్డి**



**చేవెళ్ల ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):** అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని 4 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బక్కారెడ్డి మాధవి రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 4 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదరించి ఆశీర్వదిస్తే సేవకురాలిగా పని చేస్తానని వెల్లడించారు. ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. మహిళా సాధికారత కొరకు మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలను అందించిందని గుర్తు చేశారు. మహిళల కొరకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సరఫరా చేస్తుందని, రైతుల కొరకు రెండు లక్షల రుణమాఫీ సైతం చేసిందని పేర్కొన్నారు. నిరుపేదల కొరకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసిందని ఇలా మరెన్నో సంక్షేమ పథకాలను అందించింది అన్నారు. అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలన్నారు.

# ఆశతో కాకుండా ఆశయంతో కౌన్సిలర్ బరిలో ఆశీర్వదించండి కౌన్సిలర్‌గా గెలిపించండి

## -గ్రామాభివృద్ధి చేసి చూపుతా కౌన్సిలర్ అభ్యర్థి అవురం విక్రమ్ రెడ్డి



**మొయినాబాద్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):** ఆశతో కాకుండా ఆశయంతో కౌన్సిలర్ ఎన్నికల బరిలో నిలిచినట్లు అవురం విక్రమ్ రెడ్డి తెలిపారు. మొయినాబాద్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పదవుల కోసం కాదు ప్రజల సేవ కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో కౌన్సిలర్‌గా గెలిపిస్తే గ్రామాభివృద్ధి చేసి చూపుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్య మెరుగుదలతో పాటు మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలిపారు. మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను ప్రాధాన్యంగా చేపడతానని చెప్పారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకుడు కాకుండా, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పని చేస్తానని విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను తన బాధ్యతగా తీసుకుని పరిష్కారం దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఆశీర్వదించి తనను కౌన్సిలర్‌గా గెలిపించాలని అవురం విక్రమ్ రెడ్డి కోరారు.

# అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఐఐటీ -జేఈఈ, నీట్ ప్రవేశ పరీక్షల బోధన

------దక్ష విద్యాసంస్థలం కరస్పాండెంట్ శివ శంకర్



**శామీర్ పేట్, ఫిబ్రవరి 07,(ప్రజాజ్యోతి)** అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఐఐటీ, జేఈఈ, నీట్ ప్రవేశ పరీక్షల బోధన కోర్సులు ప్రారంభించినట్లు దక్ష విద్యాసంస్థల కరస్పాండెంట్ శివ శంకర్ తెలిపారు. మేడ్చల్ జిల్లా అలియాబాద్ లోని దక్ష జూనియర్ కళాశాల లో ఈ కోర్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సునాయాసంగా ప్రవేశ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించే విధంగా బోధనా కార్యక్రమాన్ని వచ్చే విద్యా సంవత్సరం 2026-27 నుండి మొదలుపెట్టనున్నట్టు, కరస్పాండెంట్ శివ శంకర్, అకాడమిక్ డైరెక్టర్ మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో జేఈఈ -నీట్ ప్రోగ్రాం ను లాంచ్ చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు బోర్డ్ పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురి కాకుండా,మెరుగైన ఫలితాలను రాబట్టడానికి కావలసిన విషయాలను విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతో చర్చించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ నాణ్యమైన విద్యను తమ పిల్లలకు అందిస్తున్నందుకు దక్ష విద్యాసంస్థల పట్ల తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, నూతనంగా ప్రవేశపెడుతున్న కోర్సుల పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# జేఎన్టీయూహెచ్ లో ఘనంగా 14వ స్నాతకోత్సవ వేడుకలు-

## జెఎన్టియుహెచ్ వైస్ ఛాన్సర్, రెక్టర్, రిజిస్టార్ చేతుల మీదుగా డాక్టర్ పట్టాను అందుకున్న డాక్టర్ రంజిత్ కుమార్ మంద

## చదువే మీ ఆయుధం అని నిరూపించిన డాక్టర్ రంజిత్ కుమార్




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి) :** జేఎన్టీయూ హెచ్ విశ్వవిద్యాలయంలో 14వ స్నాతకొచ్చావ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. యూనివర్సిటీ రెక్టార్ ఈ ఏ పి సి ఈ టి కన్వీనర్ డాక్టర్ కే విజయ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో డిజైన్ అండ్ ఎనల్ ఆఫీస్ ఎలక్ట్రికల్ అవుట్ పుట్ విత్ డిఫరెంట్ ఎంపీపీటి టెక్నిక్స్ అనే అంశంపై జెఎన్టియుహెచ్ జేఏసీ చైర్మన్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. రంజిత్ కుమార్ పరిశోధన చేసి విజయవంతంగా డాక్టర్ రేట్ డిగ్రీ పట్టాను సాధించారు. వైస్ ఛాన్సర్, రెక్టార్, రిజిస్టర్ చేతుల మీదుగా డాక్టర్ రెట్ పిహెచ్డి పట్టాను స్వీకరించారు. గ్రామీణ పేద విద్యార్థుల కలలకు స్వరం ఇచ్చిన నాయకుడిగా, విద్యార్థి ఉద్యమాలకు గట్టి అండగా నిలిచిన వ్యక్తి డాక్టర్ రంజిత్ కుమార్ మంద. ఇది కేవలం వ్యక్తిగత విజయం కాదు, ఇది వ్యవస్థ పై పోరాడుతూ చదువు ద్వారానే పైకి వచ్చిన ఒక సామాజిక ఉద్యమ నాయకుడి విజయం. సిఫార్సులు కానీ రాజకీయ అండదండలు కానీ లేకుండా స్వసక్తిగా ఎదిగిన నాయకుడు రంజిత్ కుమార్. ఇది కేవలం అకాడమిక్ డిగ్రీ కాదు, దేశ భవిష్యత్తుకు దిశ చూపే అధ్యయనం. పునరుత్పాదక శక్తి విధానాలకు బలమైన మేదో ఆధారం. ముఖ్యంగా తన సొంత మండలంలో డాక్టరేట్ సాధించిన తొలి వ్యక్తిగా నిలిచారు. గ్రామీణ యువతకు ఇచ్చిన గట్టెనా రాజకీయ, సామాజిక సందేశం. చదువే మీ ఆయుధం... వ్యవస్థను మార్చే శక్తి మీలోనే ఉంది అన్న నినాదానికి ప్రత్యక్ష సాక్ష్యం. విద్యారంగంలోనే కాకుండా విద్యార్థుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం, అనగారిన వర్గాల స్వరంగా నిరంతరం పోరాడుతున్న నాయకుడు డాక్టర్ రంజిత్ కుమార్ మంద. ఒక్క చదువుతోనే వ్యవస్థను ప్రశ్నిస్తున్న నాయకుడు డాక్టర్ రంజిత్ కుమార్.

# నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రాధాన్యం

- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి)** అంగరంగ వైభవంగా నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవం పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ రాష్ట్ర పూర్వ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నాయి బ్రాహ్మణ సంఘం వారి అభ్యున్నతికి బాటలు వేస్తూ.. నూతనంగా నిర్మించిన నాయీ బ్రాహ్మణ కమిటీ హాల్ శిలాఫలకాన్ని స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... నాయి బ్రాహ్మణుల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో నిరంతరం కృషి చేశామని అన్నారు. భవిష్యత్తులో గోపినగర్, నెహ్రూనగర్ తదితర కాలనీలను, బస్తీలను అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చిన కార్పొరేటర్ శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం తరపున శ్రీమతి రాగం సుజాత నాగేందర్ యాదవ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ అంబేద్కర్ భవన్ అధ్యక్షులు రమేష్, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, గణపురం రవీందర్, గఫర్, నరసింహారెడ్డి నరసింహారెడ్డి, సాయన్న అధ్యక్షులు, ముత్యాల రవిందర్ ప్రధాన కార్యదర్శి, పరుశురాం ఉపాధ్యక్షులు, బీదర్ కోట శేఖర్ కోశాధికారి, రవి కుమార్ చైర్మన్,
మాణిక్ ప్రభు వైస్ చైర్మన్, గౌరవ అధ్యక్షులు భాస్కర్, మైలారం సురేష్ ముఖ్య సలహదారులు ముత్యాల జనార్ధన్, దైవపూజ దశరథ్, బిక్షపతి, శివ రామయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు సత్యం, మల్లేష్ కుమార్, సాయి కుమార్ ప్రచార కార్యదర్శులు ఆలింద్ బాల్‌రాజ్, కె.కె సత్తి రాజు, జాయింట్ సెక్రటరీలు హరి కృష్ణ, జగదీష్ రామ చంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీస్ నరేష్, రమేష్, వెంకటేష్, కార్యదర్శులు విజయ్ కుమార్, విఠల్ వెంకటేష్ తాండ, కార్యనిర్వాహక సభ్యులు విజయ్ భాస్కర్, బల్వంత్ కుమార్, మంగళి సత్తి, అనిల్ కుమార్, పాల్వాయి రాజు, గోంగుల శేఖర్, ఆనంద్, ఈశ్వర్, మల్లేష్, మచెందర్, మహేందర్, మాణిక్యం, శంకర్, రాజు, దేవేందర్, మైలారం
కమిటీ సభ్యులు సంఘం సభ్యులు స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవలో 'దేవర'..!

- ప్రచారంలో దూసుకెళ్తున్న సమత వెంకట్ రెడ్డి
- సొంత నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్న నేత
- గుడులు, బడులు, కమ్యూనిటీ అవసరాలకు లక్షల్లో సాయం



**చేవెళ్ల ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):**
దేవర సమత వెంకట్ రెడ్డి... చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఈ పేరు తెలియని వారుండరు. భర్త పీ ఏసీ ఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి సహకారంతో ఎవరైనా సాయం కోసం వచ్చినా, సమస్యతో వచ్చినా వెంటనే స్పందించడం, ఆలస్యం లేకుండా పరిష్కారం చూపడం ఆమె ప్రత్యేకత. ఇప్పటికే సొంత నిధులతో రోడ్లు వేయించడం, బోర్లు త్రవ్వించడం, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణంలో చేయూత ఇవ్వడం.. చేశారు. గుడులు, బడులకు విరాళాలు అందిస్తూ అటు ఆధ్యాత్మిక త, ఇటు సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్నారు. ప్రస్తుతం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డు నుంచి పోటీ పడుతున్న ఆమె ప్రచారం లో దూసుకెళ్తున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కూడా ఆమెకే డిక్లేర్ కావడంతో ప్రజలు ఎక్కడికెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారు.

**భర్త సహకారంతో సేవా కార్యక్రమాలు**

చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి సహకారంతో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. మల్లన్న గుడి నిర్మాణానికి రూ. 30 లక్షలు, రజక సంఘం భవనానికి సొంత స్థలం, విశ్వకర్మ కాలనీ లో సొంత నిధులతో సీసీ రోడ్లు, ప్రభుత్వ స్కూల్ లో మౌలిక సదుపాయాలు కల్పించారు.

**సొంత మేని ఫెస్టో**

ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న సమత వెంకట్ రెడ్డి సొంత మేని ఫెస్టో ను ప్రకటించారు. ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ. 25,000, విద్యాభివృద్ధికి చేయూత, ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు రూ. 21,000 ఆర్థిక సాయం ప్రకటించారు. ప్రభుత్వ పథకాలు పేదలకు సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ. 10 లక్షల ఆరోగ్య భీమా, రూ. 500కు గ్యాస్ సిలిండర్, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు భరోసా, రైతు బీమా పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.







మున్సిపల్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి సహకారంతో కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలన్నారు.

# కొల్తూరు బీజేపీ అభ్యర్థి వెంకగళ్ళ అనూష గెలుపే లక్ష్యంగా ముమ్మర ప్రచారం





**శామీర్ పేట్,ఫిబ్రవరి 07.(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూరు 18వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా వెంకగళ్ళ అనూష గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీజేపీ సెక్రటరీ చింతల మాణిక్య రెడ్డి ప్రోత్సాహంతో, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బలపరిచిన అభ్యర్థిగా వెంకగళ్ళ అనూషను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్రజల కష్టనష్టాలలో తోడుగా నిలిచే సేవకురాలిగా, కొల్తూరు వాస్తవ్యురాలైన అనూషను కౌన్సిలర్‌గా గెలిపించాలని బీజేపీ నేతలు పిలుపునిచ్చారు. కొల్తూరు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో గ్రంథాలయం ఏర్పాటు, మరుగుదొడ్లు, ఆటస్థలాలు, పార్కులు, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులకు పింఛన్లు అందేలా కృషి చేయడం, రైతులకు యూరియా, రైతు బంధు వంటి పథకాలు అందేలా సహకరించడం బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. గత పన్నెండు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని 18వ వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో వెంకగళ్ళ అనూష గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రచారం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ ఇన్‌చార్జ్ తుప్పటి ఆనంద్, దండ్గే సూర్య, శ్రీనివాస్ వర్మ, శ్రీధర్ రెడ్డి, కసంశెట్టి ఉష, కృష్ణ కుమారి, వేణుగోపాల్ తదితర బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# చైతన్యనగర్ కాలనీలో 32 సీసీ కెమెరాలు ప్రారంభం

## మరియు నూతన సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో నూతన సి.సి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన మరియు కాలనీలో 32 సి సి కెమెరాలు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని. ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని.. సీసీ కెమెరాలు మరింత భద్రత, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పిస్తాయని తెలిపారు. రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు మరియు కాలనీలో ఏర్పాటుచేసిన సిసి రోడ్లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఎస్సై అనిల్ రెడ్డి , గౌతమ్ మరియు కాలనీ అధ్యక్షులు సంజీవరెడ్డి,, కాలనీ మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, జలంధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి యాదయ్య, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎల్లమ్మ ఆలయ చైర్మన్ శివకుమార్, మాజీ చైర్మన్ రామ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జయరావు, చంద్రశేఖర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అశోక్ కుమార్, కృష్ణారెడ్డి మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కమలం గుర్తుకు ఓటేసి దేవర మనిషాను గెలిపించండి

-



## బిజెపి సీనియర్ నాయకుడు మల్గారి రమణారెడ్డి

## - దేవర మనీషా గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం

**చేవెళ్ల ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):** అభివృద్ధి కావాలంటే బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి దేవర మనిషాను గెలిపించాలని బిజెపి సీనియర్ నాయకుడు మల్గారి రమణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 12వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి పార్టీతోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యమన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు బిజెపి పార్టీ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ప్రజలంతా ఆలోచించి అభివృద్ధి చేసే బిజెపి పార్టీని గెలిపించాలన్నారు. ఎల్లప్పుడు అందుబాటులో ఉండే అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.

# ఒడిశా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ మేళా 2026 -- 2వ రోజు





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామములో ఒడిశా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ మేళా 2026 రెండవ రోజు ప్రముఖ అతిథుల హాజరుతో ప్రత్యేకంగా నిలిచింది. వీరిలో బి. పి. ఆచార్య (మాజీ ×ుూా), డా. సునీల్ స్వైన్ (సీనియర్ కార్డియాలజిస్ట్, అపోలో ఆసుపత్రులు), డా. మనస్ పాణిగ్రాహి (సీనియర్ న్యూరోసర్జన్, కిమ్స్), మరియు శ్రీ సిద్దార్థ మోహంతి (సెల్ఫ్ వ్యవస్థాపకుడు, సీరియల్ ఆంత్రప్రెన్యూర్) ఉన్నారు. సాంస్కృతిక సాయంత్రం విభిన్న కళా ప్రదర్శనలతో ఆకట్టుకుంది. నాద్భేద్ ద్వారా కథక్ నృత్యం, మహిళల గ్రూప్ ర్యాంప్ వాక్, నృత్యపురి ద్వారా ఫోక్ డాన్స్, డి ఆర్ డి ఓ మహిళల గ్రూప్ ద్వారా సంపల్పురి నృత్యం, అమృత బేహెరా గానం, మరియు బనిశ్రీ కళా కేంద్రం ద్వారా గిరిజన నృత్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ మేళాలో 30కి పైగా క్రాఫ్ట్ స్టాళ్లు, 20 ఒరిజినల్ ఒడియా ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఒడిశా యొక్క గొప్ప వారసత్వం, కళలు, వంటకాలను ఈ మేళా ఘనంగా ఆవిష్కరిస్తోంది.

## చిలుకూరు 1వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా శశికళ శివశంకర్ ప్రజల ముందుకు

## -ఫిబ్రవరి 11న సింహం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి

## -ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తా



**మొయినాబాద్ :ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ 1వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా శశికళ శివశంకర్ ఎన్నికల బరిలో నిలిచారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వార్డ్‌లో మౌలిక వసతుల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. మహిళలు, యువత, వృద్ధుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శశికళ శివశంకర్ ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో సింహం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల ఆశీర్వాదంతో కౌన్సిలర్‌గా గెలిచి చిలుకూరు 1వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ధీమా వ్యక్తం చేశారు,

# గోదావరి జలాలతో పరిగి--తాండూర్ సస్యశ్యామలం చేస్తాం

**:పరిగి సభలో సీఎం రేవంత్ రెడ్డి**

**ఎమ్మెల్యే డా. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి**

**అభివృద్ధిలో వేగం:సీయం**

**కేసీఆర్--మోదీపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు**

**ప్రజల అభివృద్ధే మా అజెండా"**

**సీఎం రేవంత్ రెడ్డి**

**బీజేపీ--బీఆరెస్ మధ్య చీకటి ఒప్పందాలు:సీఎం ఆరోపణ**










**పరిగి, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగిలో శనివారం ఎమ్మెల్యే డా. టీ రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి బాట" బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్, పన్నెండేళ్లు దేశాన్ని పాలించిన మోదీ తెలంగాణకు చేసిందేమీ లేదని వ్యాఖ్యానించారు. నిజంగా ప్రజా సమస్యలు పరిష్కరించి ఉంటే ఈ రోజు ఇల్లు ఇల్లు తిరిగి ఓట్లు అడగాల్సిన పరిస్థితి వచ్చేదా? అని ప్రశ్నించారు.

బీజేపీ నాయకులు మోదీ ముఖం చూసి ఓటేయాలని చెబుతున్నారని ఎద్దేవా చేసిన సీఎం, "ఎవరైనా పెళ్లి పెద్దను చూసి పిల్లనిస్తారా?" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గల్లీలో ఉండే కార్యకర్త పని చేయకపోతే ఢిల్లీకి వెళ్లి అడగాలా? అంటూ ప్రజల్లో నవ్వులు పూయించారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ ఫారమ్‌లను బీఆరెస్ ఆఫీసుల్లో తీసుకుంటున్నారని, రెండు పార్టీల మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు.

**--గోదావరి జలాల విషయంలో కేసీఆర్ ద్రోహం**

ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టుకు కేసీఆర్ అడ్డుపడ్డారని సీఎం తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలు అందిస్తే వేల ఎకరాలకు సాగునీరు లభించేదని చెప్పారు. చేవెళ్ల వద్ద ఉన్న శిలాఫలకమే దీనికి సాక్ష్యమని అన్నారు. ఆనాడు పార్టీ మారిన నాయకులు జిల్లా అభివృద్ధి కోసమే అన్నారు గానీ, ప్రాజెక్టు అనుమతులు ఎందుకు తీసుకురాలేదని నిలదీశారు.

లక్ష్మీదేవిపల్లిలో రిజర్వాయర్ భూసేకరణ త్వరలో పూర్తి చేసి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. గోదావరి జలాలు తీసుకొచ్చి తాండూర్, పరిగి, వికారాబాద్ ప్రాంతాలను సస్యశ్యామలం చేయడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. కాళేశ్వరం కూలేశ్వరంగా మారింది లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారిందని సీఎం విమర్శించారు. ఆ ప్రాజెక్టుతో ప్రజలకు ఉపయోగం లేకుండా కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు, వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. కెసీఆర్ నిర్లక్ష్యం వల్ల రంగారెడ్డి జిల్లా తీవ్రంగా నష్టపోయిందన్నారు.

పరిగిలో అభివృద్ధికి ఎమ్మెల్యే డా. రామ్మోహన్ రెడ్డి కృషిపరిగి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని సీఎం ప్రశంసించారు. అ-ప్పా జంక్షన్--మన్నెగూడ రోడ్డు కేసులను పరిష్కరించి పనులను వేగవంతం చేశామని తెలిపారు. తాండూర్ రోడ్డును కూడా పూర్తిచేసే బాధ్యత తమదేనన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లతో పరిగి ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం రెండేళ్లలో పేదలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం అందించామని, రైతు రుణమాఫీతో రైతుల కళ్లల్లో ఆనందం చూశామని సీఎం తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 70 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి పథకాలు ఇందిరమ్మ రాజ్యానికి నిదర్శనమన్నారు. వచ్చే ఎనిమిదేళ్లూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యమే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

చివరగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. "మనపై విషం చిమ్మే పాములకు మళ్లీ పాలుపోసి బతికించొద్దు" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ సభలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల ఆలోచనలో మార్పు అవసరం

**- కే. శ్రీనివాస్**






**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):** నేటి సోషల్ మీడియా యుగంలో విద్యార్థులు తమ ప్రతిభను వెలికి తీసి ప్రత్యేకతను చాటుకోవాల్సిన అవసరం ఉందని వికాస్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు, తెలంగాణ ఉద్యమ నేత, ప్రిన్సిపాల్ కే. శ్రీనివాస్ అన్నారు. శనివారం వికాస్ జూనియర్ కళాశాలలో సీనియర్ విద్యార్థులకు జూనియర్లు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాలాన్ని, అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ దశలోనే సరైన మార్గాన్ని ఎంచుకొని, తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆశలను నెరవేర్చేలా ఎదగాలని పిలుపునిచ్చారు. దేశం, జాతి పట్ల అభిమానంతో ఉన్నత వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, రామచందర్, నర్సింహులు, వరలక్ష్మి, హబీబు న్నీసా, ఖదీర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. 2024--25 విద్యా సంవత్సరం గ్రూపు టాపర్లు ఆకాస్, గాయత్రి, రెహన్, హరిప్రసాద్, ఆనంద్, భాను ప్రసాద్‌లను సన్మానించారు. క్రీడా విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం తరలిన ప్రజలు

**-12వ వార్డులో విస్తృత ప్రచారం**

**-ఎమ్మెల్యే సహకారంతో వార్డును**

**ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా**

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి**



**తాండూరు ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి :-** ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరు పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీరజ బాల్ రెడ్డి నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి మహిళలు, స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చారు. తనను గెలిపించడం కోసం హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి ఓటర్లను కోరారు. అనంతరం 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీరజ బాల్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం ఎన్ని నిధులైన తీసుకొస్తానని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని గుర్తు చేశారు. అర్హులైన అందరికీ కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు కనీస అవసరాలు మంచినీటి సౌకర్యం విద్యుత్ వంటి సమస్యలను రాకుండా జాగ్రత్తలు చేపడతామని చెప్పారు. ఇతర పార్టీల నాయకులు స్వార్థం కోసం చెప్పే మాయ మాటలు నమ్మొద్దని గుర్తు చేశారు. అదేవిధంగా మీ ఓటుతోనే వార్డు అభివృద్ధి చెందుతుందనే నమ్మకంతో తనను గెలిపించడం కోసం మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తు కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి, పలువురు కార్యకర్తలు, మహిళలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మునిసిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ధారూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సందడి



**ధారూర్ ఫిబ్రవరి 07( ప్రజా జ్యోతి)** వికారాబాద్ పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సభ్యుల విజయానికి మద్దతుగా ధారూర్ మండల్ ఆధ్వర్యంలో శనివారం నాడు 32 వార్డు సభ్యులు శ్రీమతి బాదం అనురాధ అశోక్. గెలుపు మద్దతు కోసం ప్రచారంలో గడప గడపకు వెళ్లి మీ అమూల్యమైన ఓటు 32వ వార్డు అభ్యర్థి బాదం అనురాధ అశోక్ గారికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలనీ కోరారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గడ్డం అనన్య ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులను గెలిపించాలని అభ్యర్థించారు. వికారాబాద్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ హోదాలో ఉండడంతో వికారాబాద్ మునిసిపాలిటీ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులను తీసుకువస్తారని గడ్డం అనన్య హోదాలో ఉంటే ఆ నిధులు సక్రమంగా ఖర్చు చేసి ప్రతి కాలనీని అభివృద్ధి చేస్తుందని తెలిపారు. అన్ని వార్డు లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తేనే ఇది సాధ్యమవుతుంది పట్టణ ప్రజలు ఆలోచన చేసి ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికలలో చేయి గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ధారూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాన్సింగ్ నాయక్. మాజీ వార్డు మెంబర్ మహమ్మద్ దావూద్. ఏఎంసీ డైరెక్టర్ పటేల్ అమరేశ్వర్. మైనార్టీ నాయకులు మండల సీనియర్ నాయకులు బాబా ఖాన్. కల్వ కిరణ్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 36 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి సిరి చందన గెలుపు ఖాయం

### -వార్డును అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతా
### -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిరి చందన





**తాండూరు ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి :–** తాండూరు మున్సిపల్ పరిధిలోని 36వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కల్వ సిరి చందన గెలుపు ఖాయమని వార్డు ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు చెప్తున్నారు. తొలి సారిగా రాజకీయాలలో అడుగుపెట్టాను వార్డు ను అన్ని విధాలుగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ప్రజలకు అభయమించారు. శనివారం రోజు వార్డులోని శుభాష్ నగర్ లో ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. తనకు రాజకీయ అనుభవం లేకపోయినప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఒక విద్యావంతురాలిగా, న్యాయవాద వృత్తిలో అడుగుపెట్టి ప్రజా సేవలో ఉండాలనే లక్ష్యంతో మీ ముందుకు వచ్చానని చెప్పారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి వార్డులోని సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో 36వ వార్డు ప్రజలందరూ కూడా హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అమరులైన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ప్రభుత్వ అండ



**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 07(ప్రజాజ్యోతి):** విధి నిర్వహణలో అసమాన ప్రతిభ చూపుతూ ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వికారాబాద్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ విజయ భాస్కర్ గౌడ్ తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో కలిసి సౌమ్యకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నెల 22న నిజామాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో గంజాయి మాఫియా వాహనం ఢీకొనడంతో సౌమ్య తీవ్రంగా గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. సౌమ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఆమె సర్వీస్ కాలానికి సంబంధించిన వేతనం, కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, అలాగే ఆమె సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సౌమ్య కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా అందజేశారని చెప్పారు. సౌమ్య త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని గంజాయి తదితర మత్తు పదార్థాల నివారణకు ధైర్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సీఐ రాఘువీణతో పాటు ఇతర ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ మాజీ మండల పార్టీ నాయకుడు లక్ష్మారెడ్డి.



**మోమిన్ పేట ఫిబ్రవరి 7 (ప్రజాజోతి )** భారతీయ జనతా పార్టీకి చెందిన మాజీ మండల పార్టీ నాయకుడు ఎల్. లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ రాజు, శ్యామ్, చింటూ శనివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీజేపీలో ప్రజా సమస్యలకు సరైన ప్రాధాన్యం లేకపోవడంతోనే కాంగ్రెస్‌లో చేరినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పనిచేస్తోందని, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సురేందర్, కాంగ్రెస్ నాయకులు ఏ రాజ్ పాషా, చంద్రకాంత్, మైపాల్, బాబా, రాజు, అరుణ్, షానవాజ్, ప్రభాకర్, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.



# 23వ వార్డు కౌన్సిలర్ గా తనను గెలిపించండి

### -వార్డు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా
### -బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గడ్డల పరిమళ





**తాండూరు ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి :–** ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో తనకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డల పరిమళ రవీందర్ ప్రజలను కోరారు. శనివారం రోజు 23వ వార్డులోని ఓటర్లను ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు కనీస సౌకర్యాలు అయిన విద్యుత్, మంచినీటి, సమస్య, రోడ్లు, మురుగునీటి కాలువలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తానని చెప్పారు. ఈనెల 11న జరిగే మునిసిపల్ ఎన్నికలలో 23వ వార్డు ప్రజలందరూ కూడా మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

### 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మాల శ్రీవాణి



**కొడంగల్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా మాల శ్రీవాణి బరిలో నిలిచానని 12వ వార్డు ఓటర్లందరూ చపాతీ రోలర్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. 12వ వార్డుస్వతంత్ర అభ్యర్థి మాల శ్రీవాణి మాట్లాడుతూ తమ వార్డు అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని భేద భావాలు లేకుండా 12వ వార్డు ప్రజలందరి కోసం పాటుపడతానని తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని 12వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు . స్వతంత్ర అభ్యర్థి మాల శ్రీవాణి వెంట మాల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా



### - సీరియల్ నంబర్ 1 కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
### -సమిష్టి నిర్ణయాలతోనే అభివృద్ధి చేసుకుందాం
### - సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆరో వార్డు గంటి సురేష్ కుమార్

**కొడంగల్ ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి న్యూస్:** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంటి సురేష్ కుమార్ ఆరో వార్డు కౌన్సిలర్ గా బరిలో దిగిన తనను ఆరవ వార్డులోని ఓటర్లందరూ అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని ఆరవ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆరో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా సిపిఐ పార్టీ తరపున బరిలో నిలిచానని సీరియల్ నంబర్ 1 కంకి కొడవలి గుర్తు ఓట్లు వేసి గెలిపించాలని, ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండని ఆరవ వార్డు ను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కొట్లాడి నిధులను తీసుకువస్తానని కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోనే ఆరవ వార్డును అన్ని అంగులతో సకల సౌకర్యాలతో అభివృద్ధి పరచి చూపిస్తానని ఆరవ వార్డు ఓటర్లందరూ అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని ఆరో వార్డు అభివృద్ధి కోసం వార్డు ప్రజలందరితో కలిసి చర్చించి కలసికట్టుగా అభివృద్ధి పరచుకుందామని గత 25 సంవత్సరా లుగా న ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.